క్లుప్తంగా

ఆర్థిక సాయం

టేకుమట్ల: మండలంలోని కలికోటపల్లి గ్రామానికి చెందిన చింతల లింగయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని తెలంగాణ నిర్మాణ పార్టీ, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవిపటేల్ పరామర్శించి, రూ.5116ల ఆర్థిక సాయం అందజేశారు. ఇనుగాల ప్రణయ్, గునిగంటి విష్ణు, భూక్య కిరన్, ఈర్ల విష్ణు, తదితరులు ఉన్నారు.

గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌గా బుచ్చయ్య

కాటారం: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్‌గా కళాశాల అధ్యాపకుడు జె.కె.బుచ్చయ్య నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ రాజేందర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సిరిసిల్ల శ్రీనివాస్, వీరయ్య, రాజు నూతన ప్రిన్సిపాల్ బుచ్చయ్యకు పుష్పగుచ్ఛం అభినందనలు తెలిపారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా సురేష్



టేకుమట్ల: మండలంలోని పెద్దంపల్లి గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షుడిగా బొంగోని సురేష్‌ను సంఘం నాయకులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన ప్రతీ ఒక్కరికి సురేష్ ధన్యవాదాలు తెలిపారు. గౌడ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, గౌడల హక్కుల కోసం పాటుపడతానని అన్నారు.

నియామకం

మల్హర్: మండలంలోని తాడిచర్ల హనుమాన్ టెంపుల్ ఆవరణలో బీజేపీ మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ముడతనపల్లి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులుగా గీట్ల శ్రీనివాస్‌రెడ్డి, సభావత్ నాగారజు, లౌడియ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఇండ్ల అశోక్, రాగం సతీష్, నేరడుకొమ్మ సుగుణాకర్ రావు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా లింగన్నపేట అశోక్, కార్యదర్శిలుగా దడిగోప్పుల రాజు, ఊట్నూరి శ్రావణ్‌లను నియమించారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు గంగాధారి సమ్మయ్య, నాయకులు నాగేంద్రబాబు, నిశాన్‌భాష, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలో సీపీఆర్ఎంఎస్ హెల్త్‌కార్డుల కోసం దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కారణాలతో డిస్మిస్ అయిన, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల భార్యలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 31 వరకు ఉందన్నారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

కాటారం: మండలంలోని మేడిపల్లి అటవీప్రాంతంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బొంకూరి నర్సయ్య(60), తన భార్య బొంకూరి లక్ష్మి(55), కుమారుడు శ్రీకాంత్‌తో కలిసి వాహనంలో భూపాలపల్లి వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన బొలేరో వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో నర్సయ్య, లక్ష్మి, శ్రీకాంత్‌తో పాటు బొలేరో వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు సైతం తీవ్రగాయాల పాలయ్యారు. ఎస్సై అభినవ్ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా ఆస్పత్రులకు తరలించారు. నర్సయ్య భూపాలపల్లి సింగరేణి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందగా ఆయన భార్య లక్ష్మి బుధవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

మహిళ ఆత్మహత్య

టేకుమట్ల: అనారోగ్య కారణాలతో గడ్డి మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రాఘవాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన అంతనగిరి రాజేశ్వరీ(42) అనే మహిళ కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుందని, ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్సనిమిత్తం చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతురాలి కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

సివిల్ ఆస్పత్రి



క్యూలైన్‌లో రోగులు



వైద్య సేవలు అంతంతే..!

ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో లేని డాక్టర్లు
- ఇబ్బందులు పడుతున్న రోగులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

చిట్యాల: ఒకప్పుడు రాష్ట్ర స్థాయిలో పేరుగాంచిన సివిల్ ఆస్పత్రి నేడు డాక్టర్లు లేక దినస్థితిలో వెలవెలపోతుంది. ఉన్న డాక్టర్లతో నారాయణ అంటూ కాలం వెల్లదీస్తున్న వైనం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉంది. డాక్టర్లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి వైపు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు అప్పుడప్పుడు వచ్చిన ఇందులో ఎంత మంది డాక్టర్లు ఉన్నారనేది చూసిన దాఖలాలు లేవు. ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడంతో రోగులు పరకాల, హనుమకొండ పట్టణాలకు వెళ్తున్నారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులు ఉంటాయని గొప్పలు చెప్పడమే తప్ప చేతలలో లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

వైద్యులు లేక ఇబ్బందులు

30 పడకల ఆస్పత్రి 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినట్లు అధికారుల కాగితాలలో ఉన్నాయి. కనీసం 30 పడకల ఆస్పత్రికి సరిపడే సిబ్బంది కూడా లేకపోవడం విడ్డూరకరంగా ఉంది. ప్రస్తుతం ఆస్పత్రితో ఒక సూపరింటెంటెంట్, ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులు, మరో ఇద్దరు డిప్యూటేషన్‌పై జనరల్ వైద్యులు ఉన్నారు. అలాగే గైనాకాలాజిస్ట్, మత్తు వైద్యులు జిల్లా కేంద్రంలో, సివిల్ ఆసుత్రిలో రెండు చోట్ల వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో అత్యవసర సమయంలో ఇక్కడి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం 50 పడకలకు కావాల్సిన డాక్టర్లు.. ఆస్పత్రి సూపరిండెంటెంట్‌తో పాటు గైనాకాలాజిస్ట్ ఇద్దరు, మత్తు వైద్యులు ఇద్దరు, దంత వైద్యుడు, పిల్లల వైద్యులు ఇద్దరు, ఫిజిషియన్, సర్జన్, రేడియాలాజిస్ట్, పోస్టుమార్ట్ డాక్టర్ ఉండాలి. ఇందులో ఎవరూ సక్రమంగా లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సివిల్ ఆసుపత్రిలలో సరిపడ వైద్యులను నియమించాలని పలువురు కోరుతున్నారు.

డ్యూటీలో ఇద్దరే..!





వైద్య పరీక్షలు చేస్తున్న సూపరింటెండెంట్ తిరుపతి, డాక్టర్ అఖిల

బుధవారం ఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఉన్నారు. అందులో సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి, మరో డాక్టర్ అఖిల ఇద్దరు మాత్రమే ఉన్నారు. తొమ్మిది గంటలకు మొదలైన ఓపీ మధ్యాహ్నం రెండు గంటల వరకు 140 మందికి పైగా రోగులు ఆస్పత్రికి వచ్చి వైద్యం సేవలు పొందారు. ఆస్పత్రికి వచ్చిన కొంత మంది అక్కడి ఓపీ కోసం అప్పటికే బారులుదీయగా రోగులను చూసి వెనుతిరిగి వెళ్లిపోయారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



బెల్లం పానకాన్ని పారబోస్తున్న అధికారులు

చిట్యాల: మండలంలోని అందుకుతండా గ్రామ శివారులో గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్‌శాఖ ఎస్సై బి.మాన్‌సింగ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గిద్దెముత్తారం గ్రామానికి చెందిన నూనవత్ సమ్మయ్య అనే వ్యక్తి అందుకుతండా గ్రామ శివారులోని జామాయిల్ తోటలో గుడుంబా తయారు చేస్తున్నడు అనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఆరు వందల లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసినట్లు పేర్కొన్నారు. ఈమేరకు సమ్మయ్యపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. కాగా, సమ్మయ్య పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది రఘుపతి, బాలకృష్ణ, విష్ణువర్ధన్ తదితరులు ఉన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

మల్హర్: మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన సుదామల్ల రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. రంగయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో అక్షుడి ఇన్కమ్ ప్లాన్ పాలసీ తీసుకున్నాడు. ఈ మేరకు బుధవారం మృతిని భార్య రాధకు రూ.1,91,000ల బీమా చెక్కును శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, సర్పంచ్ మమత నర్సయ్య, కంపెనీ ఏజీఎం అట్ల సురేష్, మేనేజర్లు పైడాకుల రమేష్, సకినాల సంతోష్,డీఓలు గాదె ప్రసాద్, మందపల్లి శ్రీధర్, సేల్స్ ఆఫీసర్స్ లింగన్నపేట శ్రీధర్, తోట వెంకటస్వామి, తిర్రి అశోక్, అడువాల కోటేష్, అడ్డూరి శివ, గ్రామస్తులు రాజన్న, రామన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు గొడుగుల పంపిణీ



గొడుగులు పంపిణీ చేస్తున్న నాయకులు

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాకా వెంకటస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, బీజేపీ కార్యవర్గ సభ్యుడు వివేక్ ఆదేశాల మేరకు బుధవారం ఫౌండేషన్ సభ్యులు, బీజేపీ నాయకులు గొడుగులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో విద్యార్థులకు ఇబ్బందులు కల్గకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో కాకా ఫౌండేషన్ ద్వారా గొడుగులు అందజేసినట్లు పేర్కొన్నారు. మున్ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో పాఠశాలలో బెంచీలతో పాటు విద్యార్థులకు నోట్‌బుక్‌లను ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి, మహిళా మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ ఉడుముల విజయారెడ్డి, నాయకులు గంట అంకయ్య, వెంకట్‌రెడ్డి, మంత్రి సునీల్, రవి, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో భక్తులు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి 16 వ వార్డు రాంనగర్‌లో బాల వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గం లింగయ్య, పసునూరి సారయ్య, కావేటి నరేష్, లింగయ్య, చుంచు శ్రీనివాస్, శేఖర్, మధు, పురం లచ్చయ్య, యూత్ సభ్యులు దాసరి వినయ్, విజయ్, దాట్ల శ్రీధర్, సత్యసాగర్ పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

కాటారం: చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ బుధవారం మండల కేంద్రంలో బీజేపీ మహిళా శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పురుషులతో పాటు సమానంగా స్త్రీలు రాజకీయాల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అన్నారు. మహిళల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ ఎంపీటీసీ ఉడముల విజయరెడ్డి, నడిగోట శ్రీవాణి, మేడ రజిత తదితరులు పాల్గొన్నారు.



మట్టితో తయారు చేసిన వినాయకుడితో
సింగు లక్ష్మీనారాయణ
దామెరకుంట, కాటారం

ఎడ్లపల్లిలో వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 40 మంది రోగుల పరీక్షించి మందులు అందజేశారు. అలాగే ఇంటింటా డోర్ సర్వే నిర్వహించి జ్వర పీడితుల వివరాలు సేకరించారు. 13 మంది నుంచి రక్త నామునాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వంశీకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ హెమ్‌సింగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 14వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2020 నుంచి 2023 వరకు ఉమ్మడి రేగొండ మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగిన రూ.13 కోట్ల 65లక్షల ఉపాధి హామీ పనులపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన వివరాలను వెల్లడించారు. పంచాయతీల వారిగా డీఆర్పీలు వెల్లడించిన వివరాలను జిల్లా అడిషనల్ గ్రామీణాభివృద్ధి అధికారి అవినాష్, క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరమ్‌సింగ్, అంబుడ్స్‌మెన్ శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ రుబినాబేగం నమోదు చేసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, బేసీకర్స్, తదితరులపై రూ.3లక్షల 64వేలను రికవరీకి ఆదేశించారు. ఎంపీడీఓ సురేందర్, ఏపీఓ జమీర్‌పాషా, సోషల్ ఆడిట్ స్టేట్ అధికారి వేణు, ఏబీసీ శ్రీధర్, తదితరులు ఉన్నారు.

రేపు డీఎస్పీ ఆవిర్భావ సభ



మాట్లాడుతున్న రవీందర్

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలో ఈ నెల 23న ధర్మ సమాజ్ పార్టీ మొదటి ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కొత్తూరి రవీందర్, దొమ్మటి రవీందర్లు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ.. ఈ ఆవిర్భావ సభకు పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. బహిరంగ సభను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుండ్ల ఓంకార్, బండారు దశరథం, మోకిడి అశోక్, గొట్ట సుభాష్ పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి బ్రిడ్జి వద్ద రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రధాన ప్రతి పక్ష పార్టీలైన కాంగ్రెస్ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కేవలం దళితుల మెప్పు కోసమే ప్రస్తావించినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణపై ప్రస్తావించకపోవడం సిగ్గుచేటన్నారు. రేపు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని, లేదంటే కేంద్ర రాష్ట్ర ప్రతిపక్ష పార్టీల వైఖరికి నిరసనగా ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామన్నారు. రాస్తారోకోతో ట్రాఫిక్ అంతరాయం కావడంతో పోలీసులు ధర్నాను విరమింపజేశారు. నాయకులు అంతడుపుల సురేష్ మాదిగ, ఇంజపెల్లి ప్రవీణ్, నేరెళ్ల ఓదెలు, దోర్నాల భరత్, పవన్, భార్గవ్, శ్రీకాంత్, మంద తిరుపతి, దాసరి రవి, ఎర్ర భద్రయ్య పాల్గొన్నారు.

వంతెన పునర్నిర్మాణానికి కృషి



వంతెనను పరిశీలిస్తున్న సిరికొండ ప్రశాంత్

టేకుమట్ల: ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలకు కూలిన టేకుమట్ల–రాఘవరెడ్డిపేట వంతెన పునఃనిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించినట్లు బీఆర్ఎస్ యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ తెలిపారు. కూలిపోయిన వంతెనను బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు కత్తి సంపత్ ఆధ్వర్యంలో ఆయన పరిశీలించి మాట్లాడారు. వంతెన కూలిపోవడం వల్ల పలు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావడం కష్టంగా మారిందని, ప్రజల కష్టాలను తెలుసుకున్న సిరికొండ మధుసూదనాచారి మరమ్మతుల విషయం ముఖ్యమంత్రితో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలోనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తారని అన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు అభినందన



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల: మండలంలోని చల్లగరిగ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు బి.అక్షయ, డి.వైష్ణవి జిల్లా స్థాయి రన్నింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు జంపయ్య, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినులను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం జంపయ్య మాట్లాడుతూ ఈ నెల 17న జిల్లా కేంద్రంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల్లో 8 వందల మీటర్ల అండర్ 16 ఇయర్స్ ఉమేన్‌లో పాఠశాల విద్యార్థిని డి.వైష్ణవి గోల్డ్‌మేడల్, అలాగే అండర్ 18 మీటర్ల రన్నింగ్‌లో బి.అక్షయ స్విలర్ మేడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికై నట్లు తెలిపారు. కాగా, విద్యార్థినులను ప్రోత్సహించి రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యే విధంగా కృషి చేసిన పీఈటీ స్వరూపరాణిని ఎంఈఓ రఘుపతి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న కార్మికులు

భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూల ఆధ్వర్యంలో వేర్వేరుగా ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రమాద బీమా వర్తింపజేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.

సింగరేణి భూములను రక్షించాలి



మాట్లాడుతున్న జోగు బుచ్చయ్య

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి సంస్థకు చెందిన భూములు, కార్మికుల క్వాటర్లను అధికారులు దారదత్తం చేస్తున్నారని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జోగు బుచ్చయ్య ఆరోపించారు. ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్క్‌షాపు సమీపంలో సింగరేణి బ్యారెక్‌లను జిల్లా గ్రంథాలయానికి కేటాయించారని, ఎస్అండ్‌పీసీ కార్యాలయ సమీపంలోని ఖాళీ స్థలాన్ని గ్రంథాలయ భవనానికి కేటాయించారని తెలిపారు. అధికార పార్టీ నేతలకు లొంగి సింగరేణి అధికారులు సంస్థ ఆస్తులను విచ్చల విడిగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి ఖాళీ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడుటకు 2015 ఎస్అండ్‌పీసీ కాంపౌండ్‌వాల్ నిర్మించి రక్షించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు పసునూటి రాజేందర్, సిరంగి రాజయ్య, వేణుగోపాల్, రాంబాబు, నాగరాజు, శ్రీనివాస్, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి

మల్హర్: గర్భిణులు, బాలింతలు సరైన పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. పోషణ మాసం సందర్భంగా మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో పోషకాహారంపై సరస్వతి బుధవారం అవహగాన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లులు, గర్భిణులు, బాలింతలు కిషోర బాలికలు స్థానికంగా దొరికే ఆకుకూరలు, పాలు, జొన్నలు, రాగులు లాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. దీంతో రక్తహీనత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పప్పులు, పాలు, గుడ్లు, జామ, బొప్పాయి పండ్లు తినడం వల్ల పిల్లలకు అనారోగ్య సమస్య తలెత్తకుండా ఉంటుందన్నారు. ఏఎన్ఎం విజయ, ఆశ కార్యకర్త రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు అరుణ, లక్ష్మితో పాటు తదితరులు ఉన్నారు.

పరామర్శ

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు బుధవారం పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్యప్రకాశ్‌రావు, నాయకులు సమ్మయ్య, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

పలిమెల: మండలంలోని పంకెన గ్రామానికి చెందిన ఏర లచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. వార్డు సభ్యులు మేక రాజక్క, సుధాకర్, జనగామ సమ్మిరెడ్డి, కలుగురి దుర్గయ్య, మోతె గట్టయ్య, మండల సత్యనారాయణ పాల్గొన్నారు.